The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H The Nizam's Dominions

# గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు, (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ " " ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, Dn. MONDAY 4-6-1934

103460

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీ భావనామసం॥ నిజవైశాఖ బ॥ ౭ సోమవారము ౩౦-౭-౪౩ఫ. { సంచిక ౭

# గ్రంథాలయములో భజనలకు

## ముందసుజ్ఞ

శ్రీ సీతారామాంజనేయ
హిందూ వర్ధక గ్రంథాలయము

సికింద్రాబాదు

గ్రంథాలయము శాశ్వతముగా [illegible] నున్నది. ఈ దిగువ గ్రంథములు నూతనముగా చేర్పబడె. 1. కాశీమజిలీ కథలు 12 భాగములు 2. కృష్ణరాయభారము 3. వివేకానందోపన్యాసములు 4. రఘునాథ చరిత్రము 5. ఆంధ్రమంత్రులు 6. [illegible] 7. మయూరధ్వజ విలాసము 8. విజ్ఞాన [illegible] ప్రకరణ 9. రాజభక్తి మార్గము 10 భక్తవత్సల శతకము 11. [illegible] 12. [illegible] 13 సర్వార్థ ప్రకాశిక, 3 ప్రతులు [illegible] 13 వరకు గ్రంథములు పండిత [illegible] గారివల్ల బహుమతి పొందబడినవి. ఇప్పటికి గ్రంథాలయమునందు సుమారు 1000 గ్రంథములున్నవి. ఈమధ్య [illegible] గ్రంథాలయమును [illegible] గ్రంథాలయమున కందజేసి ప్రతులు [illegible] ఎప్పుడైన గ్రంథాలయమునకు [illegible] చేసికొనవలెనని [illegible] అనుజ్ఞాపత్రిక పంపెరి. సాధారణముగా [illegible] వారికి అనుకూలముగా [illegible] గాకయుని కోరుచున్నాము.

[illegible] ఇట్లు
కార్యదర్శి

# అల్లమప్రభు మందిరము

భావనామ సంవత్సర వైశాఖ శు॥ ౧౦ [illegible] అల్లమప్రభు [illegible] క్రింద వ్యాసమొకటి ప్రకటింపబడినది.

ఇంతకు వ్యాసకారుని [illegible] వహించలేదు. [illegible] ప్రాముఖ్యము [illegible] యములలోని [illegible] మహాభిమానమునకు [illegible] ప్రశంసనీయమని [illegible]. అనంతరము కొన్ని [illegible] ప్రకటించి వ్యాసకర్త [illegible]. కొని [illegible] వ్యాసకర్త [illegible]. అల్లమ [illegible] సంబంధించినదే [illegible] మందిరము [illegible] గాసవారాధ్యుల వారిచే [illegible] ప్రభులింగలీల [illegible], వ్యాసకర్త యొక్క [illegible] సంతసించి పోవుదు.

అల్లమప్రభువు హిందువా [illegible] అని [illegible]. అయ్యా! హిందువే [illegible] మహాభిమానమందును, గౌరవము [illegible] [illegible] అల్లమప్రభువు. ప్రభులింగలీలలో అల్లమప్రభురాయ, అల్లమప్రభువు, [illegible], అల్లమ, [illegible] మొదలు గాగల నామములతో [illegible] బడియున్నాడు.

అల్లమప్రభువు శ్రీయాగి [illegible]. [illegible] ప్రభుమాహాత్మ్యంబు [illegible]" ప్రభులింగలీల, [illegible] "అల్లమప్రభు [illegible] ప్రమథుల [illegible]" (పేజి [illegible]) "[illegible]" (పేజి [illegible]) [illegible] అల్లమ ప్రభురాయ [illegible] [illegible] (ప్రభులింగలీల). ఇట్టి [illegible] [illegible] ప్రభులింగలీల [illegible] [illegible] ప్రభులింగలీల [illegible] పురాణము [illegible], [illegible] (ప్రభులింగలీల). అల్లమప్రభుని [illegible]

వినఁబడెను. "[illegible]" [illegible] "అల్లమప్రభువు [illegible] చరిత్ర [illegible]. [illegible] గ్రంథము [illegible]. [illegible] గ్రంథములో [illegible], అల్లమప్రభు యొక్క మహాత్మ్యము [illegible] చరిత్రము [illegible] గ్రంథము [illegible] అల్లమప్రభు. [illegible] హిందువులకు సంబంధించిన దేవుడని మా పాఠకులు గ్రహింతురు గాక.

ఏ [illegible] వ్యాసకర్త గారి దృష్టిలో "[illegible] గోపుఁడ [illegible]" ఒకచోట చేరినట్లున్న [illegible] ఈ గ్రంథము [illegible] గ్రహించెను. వ్యాసకర్త [illegible] నాటి [illegible] బయటపెట్టినారు. [illegible] చర్చలు ప్రారంభించిన [illegible]. [illegible] సంబంధము [illegible]. వ్యాసకర్త [illegible] అల్లమప్రభు [illegible] అల్లకోడు [illegible]

[illegible] అల్లమనకు [illegible] వ్యాసకర్త [illegible] అఖిల [illegible] అల్లమప్రభు [illegible] ప్రకటింపబడును. [illegible]

[illegible] గోలకొండ [illegible] వాఁడు. [illegible] ఆంధ్రదేశమంత [illegible] ప్రారంభము [illegible]

[illegible] సంప్రదాయములు [illegible], [illegible] గ్రంథము [illegible] అల్లమ [illegible] విషయమును [illegible] సంబంధించినట్లైన [illegible] కోరెదము.

[illegible] విషయము, [illegible] వ్యాసకర్త [illegible] అల్లమప్రభు [illegible] [illegible]. ఆంధ్రులు [illegible] బుద్ధిభేదము [illegible] [illegible].

[illegible] దేశము [illegible] మతప్రచారము [illegible], [illegible] అల్లమప్రభు నామముతో [illegible] ఉదహరించుచున్నాము. [illegible].

[illegible]

[illegible] ప్రభులింగలీల [illegible] [illegible] యొక్క [illegible] గోలకొండపత్రికలో [illegible] ప్రోత్సాహపెట్టిన [illegible] వ్యాసకర్తలు [illegible] ఆంధ్రులు [illegible] ప్రోత్సాహ [illegible] ప్రశంసనీయులు.

ఇట్లు,
[illegible] పంతులు.

## జిల్లాల వార్తలు

### శంకరంపేట మతకలహము

జమానతుపై మహమ్మదీయుల విడుదల

(ఒక విలేఖరి)

శంకరంపేట:

శంకరంపేట రథోత్సవములో జరిగిన మతకలహ విషయమై యిదివరకే ప్రకటించబడినది. తే ౨౪ తేది సాయంత్రము పోలీసునిర్గానిలోనున్న ౧౭మంది మహమ్మదీయులు జమానతుపైన విడుదలయి మంగళ వాద్యంబులతో మేళముతో స్వగ్రామమున ప్రవేశించిరి. కేసు విచారణ ముందుకొగలదు. భోగయ్యగారి క్రిష్టయ్యగారు యింకను వైద్యాలయమునందునే వున్నారు. గాయము యింకనూ పూర్తిగా తగ్గలేదు.

### చెన్నూరు

శ్రీ గోదావరి వాచనాలయ వార్షికోత్సవము

(స్వ. వి.)

చెన్నూరు. ౨౪-౫-౧౯౩౪

బ్ర. శ్రీ. వేదాంతం శేషాద్రిశాస్త్రిగారి యధ్యక్షతన ౨౦-౨౧ తేదీ ౧౯౩౪ వ శుక్రవారము శనివారము రోజులలో శ్రీగోదావరి వాచనాలయ వార్షికోత్సవ మత్యంత వైభవముతో జరిగెను. వాచనాల యావరణము తోరణములు, పతాకలతో నలంకరింపబడెను. చిత్రపటములతో నీతివాక్యములతో గోడ లలంకరింపబడెను. దాదాపు ౧౫౦ ప్రేక్షకులు సభనలంకరించిరి. దైవ ప్రార్థనానంతరము అధ్యక్షుని ఎన్నికలు జరిగెను. అధ్యక్షుని ప్రారంభోపన్యాసము తరువాత బ్ర. శ్రీ శ్రీరాంభట్ల వెంకటశాస్త్రి మ. రా. శ్రీ. రాంకిషన్ రావు వకీలు, విశ్వనాథరావు వకీలు బ్ర. శ్రీ [illegible] కృష్ణశాస్త్రిగార్ల యుపన్యాసముల తరువాత సభ ముగిసెను. రెండవ దినము సాయంకాలము సభ సమావేశమయ్యెను. రాబోవు సంవత్సరమున కెన్నికలు (కార్యనిర్వాహక వర్గము) జరిగెను. తరువాత కారెంగుల రామారావు, సి. సీతారాం డి రాజేశ్వరరావుగార్లు వాచనాలయాభివృద్ధిని గురించిన వ్యాసములు చదివిరి. తరువాత ఎన్ వెంకటకిషన్ రావు వకీలు, ఎం. వి మాధవరావు శ్రీరాంభట్ల వెంకటశాస్త్రి గార్ల యుపన్యాసానంతరము అధ్యక్షుల ఉపసంహారోపన్యాసముతో సభ ముగిసెను. రెండురోజులును సభికులు చందన తాంబూలములతో సత్కరింపబడిరి.

#### డాక్టరు ఖాలిదు షెల్డ్రిక్

బీదరు ౨౪ తేది

డాక్టరు ఖాలిదుషెల్డ్రిక్‌ను బీదరు వచ్చియున్నారు. బీదరు మహమ్మదీయులు వీరిని ఘనముగ స్వాగతమొసగిరి. డాక్టరుగారు జామామసీదునందు శుక్రవారపు ప్రార్థన సలిపిరి. జామామసీదునందును పాఠశాలయందును డాక్టరుగారు రాంగ్లమునందుపన్యసించిరి. ప్రోగైనచందా వీరి కొసంగబడెను.

### హత్యలు ఉపద్రవములు

ఆసిఫాబాదు జిల్లాలో సుర్కొండ గ్రామములో నరసింగుని భార్య తన బాలింత శిశువును చంపివేసెను.

ఉస్మానాబాదు జిల్లాలో సోహగాం గ్రామములో సావిత్రి మరికొందరితో కలసి అన్నిమూను చంపి ఇంటిలో ప్రేలాడగట్టి అతని భార్యయగు కృష్ణాబాయిని బాధించిరట.

నాందేడుజిల్లాలో వ్యకతూర్పు గ్రామములో ఒకడు చెట్టుక్రిందపడి మరణించియుండెను. శవపరీక్ష చేయగా అతని తల్ల పగులగొట్టబడినదని తెలిసినది.

### కారేపల్లి (స్టేషన్)

(స్వ. వి.)

సింగరేణి కాలరీస్ ౨౫ మే ౧౯౩౪

అగ్ని ప్రమాదము వలన నష్టపడినవారికి సహాయము

కారేపల్లి స్టేషన్, ౩౩ తేదిన అకస్మాత్తుగా మాలగుడిసెనుండి విప్పుంటుకొని సుడిగాలి సహాయమున కొన్ని నిమిషములలో ప్రళయమయిన అగ్ని రగులుకొని సుమారు ౩౫౦ యిండ్లు భస్మీభూతమై సుమారు లక్షరూప్యముల నష్టము సంభవించెను. యీవార్త తెలిసినవెంటనే యిల్లెందు తహశీలుదారుగారు అచ్చటికివెళ్లి బాధితుల సహాయమునకు తగు ప్రయత్నము సలిపినను కొన్నియిండ్లుమాత్రము కాపాడగలిగిరి. మాడవరోజున జిల్లా కలెక్టరు గారున్ను స్పెషల్ మేజస్ట్రేటుగారున్ను యిల్లెందు తహశీల్దారు గారున్ను అసలును పరిశీలించి తమ సానుభూతిని తెలిపి అవసరమగు సహాయము చేయుటకు వాగ్దానము చేసిరి. యిల్లెందు తహశీల్దారుగారియాజమాన్యమున నష్టపడినవారి సహాయము కొరకు ప్రత్యేకమైన సహాయపద్ధతులు యేర్పడి చండిగ్రామములకును గుడిసెలకు కావలసిన పరికరములును నొసంగబడుచున్నవి. యిల్లెందు గ్రామమువారు చందాపూర్వకముగ యొసంగబడిన మొత్తముల వివరము

నగదు

| | | | |
|---|---|---|---|
| ,, | కొండపల్లి కల్పకర్తకులు | రు | ౧౧-౪-౦ |
| ,, | యెల్లకంటి చంద్రయ్యగారు | ,, | ౧-౦-౦ |
| ,, | ఆయితా సాంబయ్యగారు | ,, | ౧-౦-౦ |
| ,, | శెగల్నాతు శేలిగారు | ,, | ౧-౦-౦ |
| ,, | దయారాంసింగ్ గారు | ,, | ౧-౦-౦ |
| ,, | రతన్ రాజయ్యగారు | ,, | ౧-౦-౦ |
| ,, | తవి జగన్నాథస్వామి | ,, | ౨-౦-౦ |
| ,, | డ శేషగిరిరావుగారు | ,, | ౧-౦-౦ |
| ,, | క కనకయ్యగారు | ,, | ౧-౦-౦ |
| ,, | చొంతుం అంబయ్యగారు | ,, | ౧-౦-౦ |

వస్తువులు

| | | | | |
|---|---|---|---|---|
| | శ్రీనిష్ఠుర్ సిమా కంపెనివారు | బస్తాలు | ౫ | జొన్నలు |
| రా. శ్రీ | బద్రినాథు రాధాకిషన్ గారు | ,, | ౪ | ,, |
| ,, | ఛగమలాలు బన్సీలాలుగారు | ,, | ౪ | ,, |
| ,, | తిమసాల్ లక్ష్మీనారాయణగారు | ,, | ౨ | ,, |
| ,, | గాశిరాం జయనారాయణ గారు | ,, | ౨ | ,, |
| | | శేర్లు | ౧౦ | వుప్పు |
| ,, | దసో హీరాలాలు గారు | ,, | ౨ | ,, |
| ,, | మోతీలాలు బిజాబర్గిగారు | ,, | ౨ | ,, |
| | | శేర్లు | ౧౨ | మిరపకాయలు |
| శ్రీ | సత్యనారాయణ రసుమిల్లుగారు | ,, | ౨ | ,, |
| రా. శ్రీ | చేంద్రభాన్ సింగు గారు | ,, | ౧ | ,, |
| | | ౧ | బస్తా | బియ్యము |
| ,, | అబ్దుల్ రహిమాన్ హిద్రా హింగారు | | ౨ | ,, |
| ,, | మోతీలాలు హీరాలాలుగారు | ,, | ౧ | పెసలు |
| | (వ్యాంకి రు) | | | |
| ,, | యెలుగూరి గోరయ్యగారు | ,, | ౧ | జొన్నలు |
| ,, | చందాగో పాలకృష్ణమూర్తి గారు | ,, | ౧ | ,, |
| ,, | కన్నయలాలు దేబులాలు గారు | ,, | ౧ | ,, |
| ,, | మూలీచంద్ మిస్త్రీలాలు గారు | ,, | ౧ | ,, |
| ,, | లోక్రారాం సులాబుచంద్ గారు | ,, | ౧ | ,, |
| ,, | యం పాపాలాలు గారు | ,, | ౧ | ,, |
| ,, | చందా రాఘవులు గారు | ,, | ౧ | సూకలు |
| | | శేర్లు | ౧౨ | మిరపకాయలు |
| ,, | మున్నాలాలు కిరాట్టాస్టు గారు | ,, | ౧ | జొన్నలు |
| ,, | బల్లి రామేశ్వరు గారు | ,, | ౧ | ,, |
| ,, | రాంబక్ష్ జయనారాయణ గారు | ,, | ౧ | ,, |
| | | శేర్లు | ౧౦ | వుప్పు |
| ,, | సీరసన్యాసి గారు | ,, | ౧ | ,, |
| ,, | బూరాశింగ కిరాట్టారు | ,, | ౧ | ,, |
| ,, | యిల్లెందుల సర్వయ్యగారు | ,, | ౧ | ,, |
| ,, | అయితా సాంబయ్యగారు | ,, | ౧ | ,, |
| ,, | సముద్రాల బ్రహ్మయ్యగారు | ,, | ౧ | ,, |
| ,, | యెం. దయాలారాంగారు | శేర్లు | ౫౦ | జొన్నలు |
| ,, | జి. శితారాంగారు | ,, | ౩౦ | ,, |
| ,, | భిక్షిలాలు లాపురీ గారు | ,, | ౨౫ | ,, |
| ,, | రాయికంటి రాజయ్యగారు | ,, | ౨౫ | ,, |
| రా. శ్రీ. జి | భూపమల్ గారు | ,, | ౨౫ | ,, |
| ,, | కే చంద్రయ్యగారు | ,, | ౨౫ | ,, |
| ,, | జి. పన్నాలాలు గారు | ,, | ౨౫ | ,, |
| ,, | అరుబక్ష్ లాసిగారు | ,, | ౬ | ,, |
| ,, | యామసానిక్రిష్టయ్య గారు | ,, | ౨౫ | |
| ,, | యెరం నారాయణగారు | ,, | ౨౫ | ,, |
| ,, | మోహన్ లాలుతోపనివాల్ గారు | | ౨౦ | ,, |
| ,, | కుంచారపు నారాయణ గారు | ,, | ౨౦ | వుప్పు |
| ,, | చేపూరి రాములుగారు | ,, | ౧౦ | ,, |
| ,, | ముక్కా రాఘవులు గారు | ,, | ౧౦ | ,, |
| ,, | పుల్లూరి సూర్యనారాయణ గారు | ,, | ౧౦ | ,, |
| ,, | కాలీ చెరణ్ తేలిగారు | ,, | ౧౦ | ,, |
| ,, | వేరెళ్ల సుబ్బారావు గారు | ,, | ౪ | ,, |

ఇకముందు యిచ్చువారిపేర్లు పత్రికలలో ప్రకటించబడును.

### అల్లజ్వారు కర్ణాటక గ్రంథాలయ వార్షికోత్సవము

అల్లజ్వారు కర్ణాటక గ్రంథాలయము యొక్క వార్షికోత్సవము మే ౨౧వ తేది సోమవారమునాడు జరుపబడెను. ఉత్సవమునకు అధ్యక్షుడుగా వరింపబడిన ఆర్. బి. మన్నర్ దార్ [హైదరాబాదు కర్ణాటకమండలి] గారికి గ్రంథాలయ కార్యదర్శియు సభ్యులును స్వాగతమిచ్చిరి. సాయంకాలము వారికి "అట్‌హోం" జరిగెను. అప్పుడు కొందరు స్థానిక ప్రజానాయకులు పరిచయము చేయబడిరి. తర్వాతవారు వార్షికోత్సవము జరుగవలసిన పందిటిలోనికి గొనిపోబడిరి. గొప్పగొప్పవారును, స్థానికోద్యోగులును హాజరైయుండిరి. కార్యనిర్వాహక సంఘాధ్యక్షుడగు నానాసాహెబ్ దేశపాండ్యాగారు అధ్యక్షుని సభవారికి పరిచయము చేసి కర్ణాటకప్రాంతములో సారస్వతోద్యమమునకు వారు చేసిన సేవను ప్రశంసించిరి. తర్వాత కార్యదర్శియగు రంకిరరావు కులకర్ణిగారు గడచిన సంవత్సరము నివేదిక చదివిరి. ఉత్సవ సందర్భమునకై యేర్పాటు చేయబడిన ఆటలపోటీలలో, గెలుపొందినవారికి అధ్యక్షుడు బహుమతులను పంచిపెట్టెను. కొందరు యువకులు పిన్యమగూర్చియు, వ్యాయామమును గూర్చియు ఉపన్యాసములను చేసిరి.

తర్వాత అధ్యక్షుడు తనకు గౌరవము చేసినందుకు అల్లజ్వారు ప్రజలకు కృతజ్ఞతను తెలిపి ఒకగంటసేపుగా దీర్ఘోపన్యాసము చేసిరి. పూర్వము భారతీయులు పేరెన్నికగాంచిన విధమును వారు పాశ్చాత్య దేశముల చరిత్రలలో వృద్ధిపొందగలవని చెప్పిరి. తన పూర్వప్రసిద్ధిని గోల్పోయిన ప్రాచీన రోమకదేశమును సైనాను ముసోలినిగారు తమ ప్రతిభచే తిరిగి ప్రాచీనౌన్నత్యమునకు తెచ్చుచున్నారు. ఆ దేవిధము నిండియా యందుతటను క్రొత్తపోకను ఉదయించుచున్నది. ఇప్పటికి అవకాశములను పూర్తిగా ఉపయోగించుకొనుటకు భారతీయులు విజ్ఞానమార్గమును అవలంబించవలయును. [illegible] మన్నప్పారు గారు గ్రంథాలయోద్యమము యొక్క ప్రాముఖ్యతను గూర్చి చెప్పి, [illegible] గ్రామములందరు ఉపయోగించుకొనదగిన ఒక [illegible] గ్రంథాలయము లుంచవలయునని మన్నప్పారు గారు హైదరాబాదు [illegible] కర్ణాటకులు తమ ఔన్నత్యమును గోల్పోయి [illegible] చెప్పి గ్రంథాలయసోపానము వారి మేల్కొల్పగలవని. ఇంతకాలో యిదిగో [illegible] కర్ణాటక [illegible] అభివృద్ధికి [illegible] సేవ [illegible] అని అప్పటి [illegible] చెప్పెను.

### వెంట్రుకలకు రంగు అక్కరలేదు

[illegible] వెంట్రుకలను [illegible] నల్లగా చేయును [illegible] వెంట్రుకలను రాలిపోకుండ చేయునట్టిము, [illegible] తెలుపు [illegible] వెంట్రుకలకు [illegible] వేరే అక్కరలేదు. [illegible] లకును వరప్రసాదము. ఒకసారి ఉపయోగించి [illegible] కనపడును.

వీపా ౧ కి వెల రూ ౧-౮-౦ టపాపు ఖర్చు ప్రత్యేకము.

Punjab Medical & Perfumery works
Amritsar

# స్థానిక వార్తలు

## ఉస్మానియా గ్రాడ్యుయేట్లసంఘము

ఉస్మానియా గ్రాడ్యుయేట్లసంఘముయొక్క కేంద్రకమిటీ సమావేశమై మదన మోహనలాల్ బి. ఏ. ఎల్. ఎల్. బి. గారు అర్ యస్ బాయనుగారికొరకై పురపాలక సంఘపు ఎన్నికలలో తమ అభ్యర్థిత్వమును వదలుకొనుటకు అంగీకరించినందుకు సంతోషము తెలుపు తీర్మానము నావో దించెను.

## నల్లగుట్ట మిత్రవాసంఘము

నల్లగుట్ట మిత్రవాసక్రీడాసంఘము (టెంపరెన్సు సోసైటి)యొక్క గౌరవ కార్యదర్శియగు యస్. సయ్యదలీగారు మే ౨౭ తేది ఆదివారము సాయంకాలము ౬-౩౦ లకు సంగీత కాలక్షేపము ఏర్పరచి సభ్యులనేకులను కొందరిని ఆహ్వానించిరి. చాలామందివచ్చిరి. గౌరవకార్యదర్శి అధ్యక్షుని పూలమాలతో నలంకరించినపిమ్మట అధ్యక్షుడు ప్రకృతసంఘమువంటి సంఘములు ఏవిధముగా అవసరములో సమర్థించిరి.

సంఘముయొక్క ఉపాధ్యక్షులగు ఎచ్. యం. అలీవ్య మగారు ఉర్దూలో ఉపన్యసించిరి. తాను సంఘమునకు సహాయము చేయుచుండగలనని చెప్పిరి తర్వాత గౌరవకార్యదర్శిగారు అతిథులకు దాంధము లను పేర్కొనిరి. తర్వాత అందరికి ఫలహారము లొసంగబడెను. హిందూ యువజనసంఘము వారు సంగీత కాలక్షేపముచేసిరి వందనములతో సభ ముగిసెను.

## పిలువని పేరంటమునకు వచ్చినదొంగ

### కోర్టులో కన్నుల కొట్టుట

మే ౨౫ నాడు సికింద్రాబాదు రెండవ మేజిస్ట్రేటు అగు ఫి. జె. అండర్సను, యం. బి. ఇ. గారు సికింద్రాబాదు పోలీసులు తెచ్చిన ఒకదొంగతనము నేరమును విచారించిరి మే నెల ౧౫ నాడు సికింద్రాబాదులో సెబాస్టియన్ వీధిలో ఒకరింటిలో పెండ్లిజరిగెనట. ఆపెండ్లిలో అందరితో పాటు భోజనముచేసి గొప్పనిద్రముగా అందరుతేచిన ప్పుడు తానుతేచి ఒకరింటికిపోయి పోటడిగెను. అందరు అయింటినుంచి వెడలిపోవునపుడు తానుతేచి తానుతీసికొనివచ్చిన కిరాయిసైకళ్ళను తీసికొని పోగొట్టెను. అయింటి అతను ఆసైకిలు మరెవరోయని అనుమానించి సైకిలును తీసికొని పోయెను. మరుసటి దినము అయింటి యజమానిగుడ్డలు కొన్ని కనబడకపోగా వీరలందరు తనమిత్రునితో చెప్పెను ఆమిత్రుడు హైదరాబాదుకుపోయి యుండి తిరిగి సికింద్రాబాదుకు వచ్చునప్పుడు కె. ఇ. యం. దవాఖానవద్ద నేరస్థుడు తనమిత్రుని గుడ్డలను ధరించియుండగా చూచెను. వెంటనే ఆయన తనమిత్రునకు చెప్పిపంపగా మిత్రుడు వెంటనేవచ్చి నేరమునియంగీకరించి యాదోంగ గుడ్డలు తనవనియు నీలగించగా పోలీసులకు అప్పగించెను. ప్రాసిక్యూషను వారు చెప్పిరి.

నేరముడు తననేరమును ఒప్పుకొనుచు తనను వదిలించవలసినదని చెప్పెను అతనికి ౬ మాసముల కఠినశిక్ష విధింపబడెను

## భ్రాతృహత్యాదోషము

### నేరస్థునికి ద్వీపాంతరవాసశిక్ష

ఒకరోజు సయ్యదు జైనుల్లాబద్దీను, అతని తమ్ముడును అధికముగా త్రాగి యింటికి ఒడలు తెలియక వచ్చిరి. జైనుల్లా బద్దీను కొందరుమిత్రులను పేకాటకై పిలిచెను సయ్యదు హుసేను ఆక్షేపించెను. అందుపై జైనుల్లాబద్దీనుకు కోపము వచ్చి తన తుపాకిని ఎత్తిపట్టి హుసేనును కాల్చివేసెను. తుపాకి శబ్దము వినగానే పోలీసులువచ్చి జైనుల్లాబద్దీనును అరెస్టుచేసి హత్యానేరము మోపిరి. పబ్లిక్ ప్రాసిక్యూటరు నేరము విచారించి నేరస్థుని సెషన్సుకు పంపిరి. సెషను గౌరవనీయ జడ్జియగు కెప్టెను వెంకటరామారెడ్డిగారు నేరారోపణ విచారించి నేరస్థునికి ద్వీపాంతరవాసము విధించినారు.

## దత్తుతెచ్చుకొనుటకు ప్రధానమంత్రిగారి అనుమతి

శ్రీమతి పద్మావతీబాయి జాగీర్దారిణి, గుల్బర్గా గారు మహరాజావారి కుమారుడగు శ్రీనివాసగారును దత్తుతెచ్చుకొనుటకు మహారాజా సర్ కిషన్ ప్రసాదుగారు అనుమతించినారు

# పెండ్లిలో హత్య

### త్రాగుడుమహత్తు

మే ౨౮ వ తేది గంగారాం యింటిలో పెండ్లిజరిగెను. ఈ సందర్భమునకు అందరు యింటికివచ్చినపిమ్మట రెండు పార్టీ లేర్పడెను. వారందరు ఒడలు తెలియకుండునట్లు త్రాగియుండిరి. ఆరెండుపార్టీలకు చిన్నవివాదముకలిగి అది లాఠీలు దెబ్బలవరకువచ్చెను. ఒకరినొకరు గట్టిగాకొట్టుకొనిరి. ఒకడు చనిపోయెను. ఈదెబ్బలలో ౨౦ మంది హాస్పిటలియుండిరి. అందులో ౧౯ మంది అరెస్టుచేయబడిరి. కాని తక్కినవారు తప్పించుకొని పారిపోయినారు.

## యజమానునివేషమున దొంగలించుట

అమీర్ ముస్తఫాదలీ రెండవనగర మేజిస్ట్రేటు, హైదరాబాదుగారు వరదమ్మలు అనువనికి ౬ నెలల కఠినశిక్షను రూ ౨౫ ల జుర్మానాను విధించిరి. నేరమేమనగా వరదమ్మలు పబ్లికుగార్డనులో మహమ్మదు బాహద్దీనువద్ద చప్రాసీగా పనిచేయుచు ఒకరాత్రి తన యజమానియొక్క గుడ్డలు ఆల్మైరాను తెరచి తన యజమాని సూటును ధరించి కొంత నగదునుకూడ తీసికొని మండిగలులో తన ఉంపుడుకత్తెయగు దానివద్దకు పోయెను. దొంగలించిన నగదుతో దానికి కొన్ని గుడ్డలను కొనుక్కొనిపోయెను. ఒక పోలీసు కానిస్టేబిలు ఆదొంగనుచూచి అనుమానించి అరెస్టుచేసెను. తరువాత వరదమ్మలను హైదరాబాదుకు తెచ్చి ఛార్జీచేసిరి

## మునిసిపలువార్డుల తనిఖీ

హైదరాబాదు మునిసిపలు కార్పొరేషనుయొక్క అధికారులు వోటరు లిస్టులో అరుహైన వీరియొక్క గాని పేరు వదలబడినచో అవి మతిరీతిలో సరిచూచుకొనుటకై అయా వార్డులందు అభ్యర్థులతోకూడ అవార్డులను తనిఖీ చేయుచున్నారు.

## సహకార డొమినియన్ బ్యాంకు భవనము

హైదరాబాదు సహకార డొమినియను బ్యాంకు భవనము కట్టించుటకై రూ ౩౦౦౦౦ లు మంజూరి చేయబడినవి.

## హిందూ అనాథబాలురకు గక్షణము

హిందూ అనాథాలయము (గౌలిగూడ, సుల్తానుబజారు, హైదరాబాదు-దక్కను)యొక్క మేనేజరుగారు తెల్పుచున్నారుగదా:—వారి అనాథాలయమందు కొలిగాను న్న కొన్ని స్థానములలో అనాథ హిందూబాలురు కొందరు చేర్చుకొనబడుదురు. వారి వయస్సు ౧౫ యేండ్లకు లోపల యుండవలయును.

## బెరారులోని పాఠశాలల్లో ౧౯ వేల

### ప్రభువుగారి దాతృత్వము

బెరారు రాష్ట్రమునందలి ఆంధ్రజాతి యున్నత పాఠశాలకు ౧౯ వేల రూపాయలదానము మహా ఘనతవహించిన శ్రీ నిజాం ప్రభువు గారొసగిరని తెలియుచున్నది.

# హైదరాబాదు కార్పొరేషను సభ

మేనెల ౨౩ వ తేదినాటిరాత్రి పురపాలకసంఘ సమావేశము ,, పురపాలకసంఘ సభ్యులయొక్క ఎన్నికల ప్రశ్నల విషయము చర్చించుటకుగాను రాజాబహాదురు వెంకటరామారెడ్డి (నగరరక్షక కార్యాధ్యక్షులు) గారి యధ్యక్షతను సమావేశమయ్యెను. పైనుదహరించబడిన ప్రశ్నలసంబంధమును ప్రతిపైనను వాదవివాదములు జరిగెను. కొన్ని కచేరీలలో ఆవశ్యక సంస్కారములు చేయునట్లు యత్నించబడెను. హాకింసుల్తానలీగారి కొన్ని సభలను సంస్కరణ గావించుటకై సూచించబడెను.

సమ్మతుల(ఓట్ల) నొసగు పత్రము (టికట్టు) విషయము లుకూడ చర్చలుజరిగెను. ఈ విషయములో ఎన్నికలకు నిలచిన అభ్యర్థుల నామములతోపాటు విద్యార్థులకు సమ్మతి నొసగువారలకు విదితమగుటకుగాను ఓటరుటికెట్టులలో పేర్లు యుండవలయునని నిర్ణయింపబడెను. రహబరుదక్కన్ పత్రికా సంపాదకులగు మౌల్వీ అహమదు మొహియొద్దీన్ సాహెబు గారు ఈ గుర్తులు మతసంబంధమైనవిగా యుండకూడదనియు; పరస్పర విద్వేషముల ప్రబలజాలకుండుటకై యిదికోరవలయునని యు యీవిషయమున పురపాలకకార్యాధ్యక్షులు ప్రత్యేకశ్రద్ధ వహించుచుండవలయుననియు తెలిపిరి. శ్రీ రామచంద్ర నాయుడు బారిస్టరుగారు అభ్యర్థులతో నామములు యుర్దూ యందును యితరభాషలందును లిఖింపబడవలయునని యభిప్రాయమొసగిరి. అందుపై శ్రీ వామన నాయుడు గారు ఉర్దూతో పాటు హిందీయందును అభ్యర్థుల నామము లిఖింపవలయునని వాక్రుచ్చిరి కొంత రహబరుదక్కన్ పత్రికాసంపాదకులగు మౌల్వీ అహమదు మొహియొద్దీన్ సాహెబు నాయుడుగారి యభిప్రాయమును ఖండించుచు స్థానికవాసులలో హిందీ భాషను చాలతక్కువమంది తెలిసికొందురనియు, ఉర్దూయందు మాత్రము వ్రాయబడినచో సరిపోవుననియు తెలిపిరి. రాజా బహదూరు వెంకటరామారెడ్డిగారు వీరి ద్వంద్వ విరుద్ధాభిప్రాయములను సరిచూచుచు, ఉర్దూయందుగాక మరేయిదవ భాషయందైనను సమ్మతిపత్రముపై అభ్యర్థినామము లిఖింపబడవలయునన్నచో శాస్త్రీయభాష అన్నిటియందును యుండవలయుననియు, ఈవిధానావలంబనమునకు కార్యభారము హెచ్చగు కావున ఉర్దూయందు మాత్రము అభ్యర్థుల నామముల వ్రాయుటచో సరిపోవుననియు వక్కాణించిరి.

నవాబు హోమియాయార్జంగుబహాదురు, మౌల్వీ అబ్దుల్ఖాదరు ఖాన్ సాహెబు లయాకొదవాదానంతరము మౌల్వీ అహమదు మొహియొద్దీను గారి యభిప్రాయానుసారము తీర్మానమంగీకరింపబడెను.

జాగీర్దారుల, పట్టభద్రుల, సాహుకారుల యొక్క ఎన్నికల విధానము తర్వాత జరుగుచుండగనే నాటిసభ యాయిదాయ బడెను.

[illegible]

## హత్యయా? ఆత్మహత్యయా? లేక ప్రమాదమరణమా?

[illegible] హత్యయా? ఆత్మహత్యయా? లేక ప్రమాద మరణమా? యను విషయమును గూర్చి పరిశోధన [illegible] జరుపుచున్నారని తెలియుచున్నది.

## [illegible]

[illegible]

## హైదరాబాదులో స్త్రీల ప్రత్యేక దవాఖానాలు

[illegible] ప్రత్యేక దవాఖానాలు ప్రత్యేకింపబడినవి.

(అస్సోసియేటెడ్ ప్రెస్)

## ఈస్టు అండ్ వెస్టు కార్పొరేషను మోసము విచారణ

[illegible] కార్పొరేషను సంబంధ మోసము అభియోగము [illegible] విచారింపబడెను. [illegible]

[illegible]

## వితంతు వివాహము

సికింద్రాబాదు, (దక్కన్) [illegible]

[illegible] రాత్రి 7 గంటలకు, సికింద్రాబాదు [illegible] వివాహము [illegible] వితంతు వివాహము [illegible] జరిగెను. [illegible]

తరుపు, [illegible] హైదరాబాదు

[illegible]

[illegible]

(వివాహ కార్యదర్శులు)

## బాలికల ఉన్నత పాఠశాల

[illegible]

[illegible]

[illegible]

మా [illegible]

కార్యదర్శి

[illegible] భూమిలోని [illegible]

# ప్రకటన

రెడ్డివిద్యార్థులవరకు తెల్యచేయడమేమనగా రెడ్డిజనసంఘము హైదరాబాదునుండి ప్రతిసంవత్సరము విద్యార్థి వేతనము లొసగబడు ప్రకారం ఈసంవత్సరముకూడ సంఘమునుండి విద్యార్థి వేతనములు యివ్వబడును, కనుక విద్యార్థి వేతనములు పొందదలచుకున్న వారు ఈ క్రిందిగువ నిబంధనలు పూర్తి చేయవలయును

1. ఉన్నతవిద్యయందు (మిడిల్ స్కూలు పరీక్షయందు) ప్యాసైనవారు లేక యింతకంటె యెక్కువతరగతిలో ఉత్తీర్ణులైనవారుమాత్రమే దరుఖాస్తులు పంపవలయును, ఇంతకన్న తక్కువతరగతిలో చదువుకున్న వారల దరఖాస్తులు కమేటీలో ఆమోదించబడవు

2. దరఖాస్తులు పంపువిద్యార్థులు తమతమ దరుఖాస్తులవెంట ప్రోగ్రస్ రిపోర్టు మరియు హెడ్ మాస్టరు గారియొక్క అభిప్రాయముకూడ పంపవలయును.

3. దరఖాస్తుగుజారు తన బీదతనము యొక్క తస్దీకు తమజిల్లాయొక్క అవ్వల్ తాలూకదారు సా॥ గారిచే పొంది దరఖాస్తువెంబడి పంపవలయును. లేక సంఘము మేనేజింగ్ కమేటియొక్క యిద్దరుసభ్యుల తస్దీకు చేయించిపంపవలయును.

4. ఇట్టిదరుఖాస్తులు 8 అమర్దాదు 1348 ఫసిలీవరకు సంఘమునకు చేరవలయును.

5. విద్యార్థివేతనముల విషయమై తే 15 అమర్దాదులోపల కమేటి యొక్కఒక అయ్యె కమేటిలో తీర్మానములు కాగలవుకనుక దరఖాస్తుగుజారులు రెడ్డిజన సంఘముయొక్క ఆఫీసులో తారీఖుకమేటి తెల్సుకొని అట్టికమేటినాడు కమేటీలో హాజరువుండవలయును.

6. గతసంవత్సరము విద్యార్థి వేతనములు పొందిన విద్యార్థులుకూడ దరుఖాస్తులు పంపవలయును.

గోలకొండ పత్రిక

శ్రావణము సం॥ నిజ వైశాఖ బ॥ ౯

సోమవారము

## మంత్రులకూటము

ఈమధ్య బొంబాయిలో భోపాలు నవాబుగారి అధ్యక్షతక్రింద భారతదేశమందలి వివిధ సంస్థానముల ప్రతినిధులు నరేంద్రమండలి విషయమై కొన్ని ఆలోచనలను చేసినట్లును, అందు మన హైదరాబాదు సంస్థానము తరఫున సర్ అక్బర్ హైదర్ నవాజ్ జంగ్ బహదర్ గారు పాల్గొనినట్లును తెలిసియున్నది. రెండు మూడు రోజులుజరిగిన సమావేశములలో ఏసంస్థాన ప్రతినిధు లేయేసూచనలను చేసినది రూఢిగా తెలియలేదుగాని ఫెడరేషను విషయమై సర్ అక్బర్ హైదర్ గారు ఎప్పుడు ఆహ్వానించిన అప్పుడు సమావేశమగునట్లు ఒక కమిటీ ఏర్పరుచబడినట్లు మాత్రము అసోసియేటెడు ప్రెస్సువార్త తెలిపినది.

కొన్నిపత్రికలు బొంబాయి సమావేశములో నరేంద్రమండలిని తీసివేసి దాని స్థానమున మంత్రులకూటమును ఏర్పాటుచేయునట్లు అనుకొనబడినదని ప్రకటించినవి. మన హైదరాబాదు సంస్థానముపక్షమున ఆసమావేశమునకు పోయియుండిన మంత్రివర్యులే అట్టిసూచనను మొదట చేసిరనియు ప్రకటింపబడినది.

ఇపుడు మరియొక అసోసియేటెడు ప్రెస్సువార్త ఆప్రకటనలందుండువిషయము సత్యము కాదనుచున్నను మొత్తముమీద ఆన్యూస్ఏజన్సీ యిపుడు చెప్పినదాని ఫలితార్థమునకును తక్కిన కొన్ని పత్రికల ఊహలకును విశేషభేదమేమియు కనబడుటలేదు.

ఇపుడు తెలియునదేమనగా హైదరాబాదు ప్రతినిధులు నరేంద్రమండలి జీవించి యుండుటకు అభ్యంతరము చెప్పలేదట. నరేంద్రమండలి వైస్రాయిగారితో సంస్థానాధిపతుల సొంతవిషయములను గూర్చిగాని లేక రాజవంశములకు సంబంధించిన విషయములను గూర్చిగాని మాత్రము ఆలోచించుచుండ వచ్చునట. ఫెడరేషను ఏర్పడినతర్వాత ఆ ఫెడరల్ ప్రభుత్వమునకు సంబంధించిన విషయములును, ఫెడరేషను ఏర్పడకనుండు సంస్థానములలో అనేకములకు సమానమైనట్టి సమస్యలును నరేంద్రమండలిచే గాక మంత్రుల కూటము చేతనే పరిశీలించబడవలయునట. ఎపుడు సంస్థానాధిపతుల ఆలోచనాపథమునుండి సంస్థానపరిపాలనా సంబంధములగు విషయములు తీసివేయబడునో అపుడు ఆ సంస్థానాధిపతులతో నేర్పడిన మండలి నామమాత్రము కాదా? సంస్థానాధిపతులను బ్రిటిషు యిండియాతో చర్చలో పడకుండునట్లు కాపాడుటకై యీసూచన చేయబడినదను కారణమును అసోసియేటెడు ప్రెస్సువార్త తెల్పుచున్నది.

ఈవార్త యెంతవరకు నిజమో యిప్పటికిని దృఢముగా తెలియుటలేదు కాని అదియే నిజమైనచో సంస్థానములలోని ప్రజలకు అందు ఆశపడదగినదేదియు లేదు. సంస్థానములలో యిపుడు ఏ రెండు మూడింటిలోనో తప్ప తక్కిన అన్నిటిని సాధారణముగా నిజమైన ప్రజలఅభిప్రాయమును వెల్లడించు శాసనసభలుగాని, మంత్రివర్గములుగాని లేవు. సాధారణముగా ప్రజాభిప్రాయము వెలిపుచ్చబడుటకు అవకాశము లేదు. మంత్రులు నిజమైన ప్రజాప్రతినిధుల నుండి ఎన్నుకొనబడుటగాని ప్రజాభిప్రాయమునకు స్వరూపములుగా ఉండుటగాని, అధమపక్షము ఆ మంత్రులు ప్రజాభిప్రాయమును ముఖ్యముగా పాటించుటగాని లేదు. సంస్థానప్రజల అభిప్రాయమును అచటిప్రభువు ఎక్కువగా ఆదరించు స్వభావము గలిగియుండుటయు, మంత్రుల ఆటంకమువల్ల అటువంటి మంచి కోరికలన్నియు సాగకుండుటయు కొన్ని గొప్పసంస్థానముల విషయములో వాస్తవములైయున్నవి. దీనికి కారణము ఏమైన నగుగాక, అది వాస్తవమని తెలిసినపుడు అటువంటి సంస్థానముల ప్రజలు నరేంద్రమండలి స్థానమున మంత్రులమండలి వచ్చునని సంతోషింపజాలరు.

---

## మ. ఘ. వ. నిజాం ప్రభువు అపర కుబేరుడు

### లండను పత్రికల దృష్టి

## ౧౯౩౫ లో ప్రభువుగారి లండను ప్రయాణము?

రాబోవు సంవత్సరములో మ: ఘ. వ. నిజాం ప్రభువుగారియొక్క లండను ప్రయాణమును వర్ణించుచు లండనులో ఒకపత్రికయగు „సండే యెక్స్‌ప్రెస్'' యొక్క లండను ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

„రాబోవు సంవత్సరము హైదరాబాదు నిజాంగారు లండనుకు రానున్నారు.

వారు ప్రపంచములోకెల్ల అంతటను ఎక్కువ ధనవంతులు. వారిని, వారిఅనుచరులను ఇంగ్లాండునకు తెచ్చుటకై ప్రత్యేకముగా ఒకస్టీమరు ఏర్పాటు చేసికొనబడును.

నిజాంగారు భారతీయ ప్రభువులలో ఎక్కువవిద్యావంతులగువారిలో నొకరు, వారు వ్యవసాయసంబంధమైనట్టియు గుర్రాలసంబంధమైనట్టియు యంత్రములను చూచి తెలిసికొనుటకై వచ్చుచున్నారు. నిజాంగారు ఏనాడుగాని ఈ దేశమునకు వచ్చుటకు ఇదియే మొదటిసారి.

„ఆరేబియన్ నైట్సు'' కథలలో వర్ణింపరాని విచిత్రకథలెన్నియోగలవు. నిజాంగారి ధనమునుగూర్చిన నిజమైనకథలుండును వాటివైచిత్ర్య మెంచుటకును కొలతగాదు.

అధనమంతయు ప్రపంచ ప్రసిద్ధములైన గోల్కొండ బంగారుగనులనుండి సంపాదింపబడినది. ఇండియాలో చూడదగిన ప్రదేశములలో గోల్కొండ ఒకటికదా?

వారిఆదాయము రోజుకు ౧౦౦౦ పౌనులు.

వారినగరములో జాగ్రత్తగా కాపలాకాయబడు ధనాగారములుగలవు. వాటిలో నూర్లకొలది బంగారు కడ్డీలు గలవు. మరియు పచ్చలు, వజ్రాలు, కెంపులు నేలపై కుప్పలుకుప్పలుగా గలవు.

స్వచ్ఛమైన కర్రతెని బంగారముతో తయారుచేయబడిన సామానులు వారిగదులను అలంకరించుచున్నవి. వారు బంగారముతో చేయబడి రత్నములు చెక్కబడిన రాజకోచిబండిలో సవారిపోవుదురు.

వారినగరులో భూమిక్రింద ౧౦౦౦౦ ఔన్సులకంటె ఎక్కువ వెండి గలదు. దాని ప్రక్కన వారియొక్క చిన్నగూడు గలదు, అందులోకి ప్రతిసంవత్సరము ౨౦౦ ఔన్సుల బంగారము చేర్చబడుచుండును.

ప్రతి సంవత్సరము బంగారు కడ్డీలతో నింపబడిన ఒక బండి భూమిక్రింద గుహలోనికి పోవుచుండును.

ఆ బంగారము చేతితో తాకబడదు. బండి బంగారముతోకూడవచ్చి అదివరకుండిన ప్రదేశముపక్కనే [illegible] నిలబడియుండును.

అంతబంగారము చేర్చబడినను సంస్థానము దానిని [illegible] లెక్కించదు. [illegible] సొంతకోశపు ద్రవ్యము [illegible] గలదు.

నిజాంగారి సేవకులు అధికారులు కూడా లేకుండా ఎప్పుడుగాని ప్రయాణము చేయరు. అనుచరుల సంఖ్య ౩౦౦ కంటె ఎక్కువ.

వారు ౧౫౦ లక్షలమంది జనమునకు ప్రభువు. వారి సంస్థానము ఇంగ్లాండు, స్కాట్లెండు ఈరెండును కలిసిన దానికంటె రెండింతలుండును.

అయినను వారు వారికొలువుచేయు ఉద్యోగులలో ఏ చిన్న అధికారికంటెనుగూడ ఎక్కువ జాగ్రత్తగా నుందురు.

వారు తొడుగుకొను ఉడుపులను గాని, బూట్లను గాని వదలిపెట్టుటకుముందు వారువాటిని పరీక్షించిగాని వదలరు. బూట్లు కుట్టినతర్వాత ఉపయోగించు పక్షమునను, గుడ్డలు పరిశుభ్రముచేసినతర్వాత పనికివచ్చు పక్షమునను వారువాటిని ఉంచుకొందురు.

అయితే ఏ అర్హమైన పనికిగాని విరాళములు ఇయ్యవలసినపుడు వారుముందుగా తమ రాజవిరాళమును యిత్తురు. లండనులో మసీదుకట్టుటకై వారు ౩౫,౦౦౦ పౌనులిచ్చిరి.

* * * * *

ఢిల్లీలో వారిగొప్ప నగరములలో నొకటిగలదు. అది వైస్రాయిగారి భవనముప్రక్కనే గలదు. వారు తమ నగరుసమీపముగానే ౨౧ తుపాకులధ్వని వారికి స్వాగతమిచ్చును. అభివందనశోభాయమానమైన యూనిఫారములు ధరించియు, పోలీసు [illegible] ధరించియు వారికి వినయము చూపుచుందురు.

* * * * *

వారికి తమాషా అంతేయిష్టము ౧౯౦౯ లో వారు వివాహమాడిన పరాసనికి స్వాగతమిచ్చుటకై సంస్థానసేవలు ప్రాచ్యవైభవముతో నలంకరింపబడి సిద్ధముగానుండెను. వారిరాక సిగ్నలుకాగానే తుత్తెపులు బయలుదేరెను. కవాతులోనున్న ప్రతివాడును కదలక మెదలక నిలిచియుండెను. కవాతు భూమికి దగ్గరమున్నట్లు „షషూ'' అనుచున్నట్లు శబ్దముచేయుచు [illegible] ఒక [illegible]. లోపల నిజాంగారు ఘంట్లు ఇగిలించుచు కూర్చొనియుండిరి.''

ఈవ్యాసములో ముఖ్యాంశభాగము నిజాం ప్రభువుగారిధనమునుగూర్చియే గలదు. ఈవ్యాసమునుబట్టి లండనుపత్రికలు భారతీయ సంస్థానాధిపతుల ధనమునే ముఖ్యముగా గణించుచుండుట స్పష్టము కాగలదు. ఏలననగా రాజ్యమును గూర్చి, ప్రజల కష్టసుఖములనుగూర్చి లేక పరిపాలనను గూర్చి ఏమియును చెప్పబడలేదుగదా.

---

## బ్రిటిషు ఇండియా వార్తలు

### బొంబాయిమిల్లులసమ్మె

బొంబాయి బట్టలమిల్లులలో సమ్మె యథాప్రకారము జరుగుచునే యున్నది. మే ౨౫ వ తేదినుండి జూను ౨వతేదివరకు పరిస్థితులలో ఒకవిశేషము ఏమనగా సమ్మె కమిటీవారు యస్. యం. జోషీగారిని, ఆర్. ఆర్. బఖాలీగారిని వారిపక్షమున కోరిన షరతులపై సమ్మె కమిటీలో చేర్చుకొనుటకు యిష్టపడలేదు. ఈ యిరువురును కార్మిక నాయకులలో మితవాదపక్ష మనదగిన దానికి చెందినవారు, వీరు ముఖ్యలను సమ్మెలో చేర్చుకొన్నచో మేము సమ్మె జయప్రదముగా సాగుటకు తోడ్పడెదమని యిదివరకు చెప్పియుండిరి. అయితే సమ్మె కమిటీవారు వారిషరతు అంగీకరింపలేదట. కార్మికులలో కొందరు కమ్యూనిస్టులు అనబడువారు గలరు; వీరు తీవ్రవాదు లనదగినవారు. వీరికి మధ్యరకము (మితవాదులు) వారిని చేర్చుకొనుటకు యిష్టము కాకుండెను. జోషీ బఖాలీగారు ఇన్నిరోజులు సమ్మెలో చేరకయున్న వారగుటచే వారు క్రొత్తసమ్మెను విరోధులని సమ్మెకమిటీ తలచెను. అదియునుగాక ౧౯౨౮—౨౯ లో సమ్మెలో వారి చర్యవిశ్వాసమును భగ్నము చేసెనట.

మే ౨౦ నుండి [illegible] సమ్మెసంబంధములైన [illegible] మొదలగువానిని [illegible] బొంబాయి పోలీసు కమీషనరు ఉత్తరువు చేసెను.

మే ౨౦ [illegible] సంబంధించిన [illegible]

...ంది పనివారు(కార్మికులు) పనిచేయుచున్నారు. ఒక వారములో పరిస్థి... ...బలమాలిన్యము... ... ఉపద్రవకర పరిస్థితులు ... ని చెప్పుచున్నారు.

మే ౩౧ వ తేదినాడు సమ్మె ప్రారంభమగును పనిలో నున్న ... కొట్లాటలు జరిగెను. సమ్మెదారులు ... ... జరుగుచున్నవి. ౫ సమ్మెదారులు పని ...ండువారిని బెదరించిరను నేరముపై అరెస్టు చేయబడిరి. ... మిల్లులు పనిచేయుచుండె, ౫౦,౦౦౦ మంది పనివాం ... వాజరైరి.

సమ్మె తీవ్రతరముగా జరుగుచుండుటవలన పనివాం ... బొంబాయి నగరము యొక్క సంపదకును ... నష్టము కలిగినది. కాబట్టి సమ్మెను కొంతమైన విధానము ... పరిష్కరించుటకై ఆలోచనలు జరుగుచున్నవి. „ఇండి ... మర్చంట్స్ చేంబర్” (భారతీయ వణిక్సంఘము) బొంబాయి) నుండి ఒక చిన్న కమిటీ యేర్పడి జాయింటు స ... కమిటీ ప్రతినిధులతో శనివారమునాడు ఆలోచనలు ప్రారంభించెను. వారు మిల్లు యజమానులతో గూడ సంభా ...ంతురట. బొంబాయి మేయరుగారును సంధికై కుతూహల ... నగరమందలి వివిధవర్తకులతో ఆలోచించుచున్నారు.

జూను ౨ వ తేది సమ్మెకమిటీ మిలవాడ కార్మికుల ... చేయుచున్న విషయమై మరల ఆలోచించెను. ...మేమనగా రెప్ట్ ఖిలింగర్లు (కార్మికులలోనే ఒక అభి ... భేదమునకు చెందినవారు) కార్మికులలో నాయకులు ... అధిక సంఖ్యాకులగువారి అభిప్రాయమును కనుగొననిది ... ప్రస్తుత సమస్యను పరిష్కరించగూడదనుచున్నారు.

ఈలోగా మే ౩౧ నాడు అహమదాబాదు పౌరులు ...కెని, సమ్మెదారులయెడ సానుభూతిని, సమ్మెదారుల విష ...మున ప్రభుత్వము అవలంబించుచున్న ... విధాన దూషణ ... తెలుపు తీర్మానము చేసినారు.

## ఎండవడ, పరశురామప్రీతి

మే ౨౮ నుండి జూను ౨ వతేదివరకు ఇండియా దేశ ...యొక్క వార్తలలో ప్రథమస్థాన మాక్రమించునవి మరల ఎండవడ, పరశురామప్రీతులకు సంబంధించినవే. మే ౨౮ ...నాడు బెజవాడలో ఎండవడవలన ముగ్గురుశిశువులు మరణించి..., ఇట్లే విజయనగరములో ఇద్దరు. మచిలీపట్టణ ప్రాంతము ...ము గురును మరణించినారు. ఎండవేడిమి ౩౧ వతేదికి ౪ ...కాలమునుండి దక్షిణ హిందూదేశములో ౧౧౧ డిగ్రీ ... మొదలుకొని ౧౧౫ డిగ్రీలవరకు ఉండెను.

